క్లుప్తంగా

'పీవీఎస్ ' సేవలు ప్రశంసనీయం



రక్తదాతకు జ్ఞాపికలు అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చాటిటబుల్ ట్రస్ట్ 7వ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ట్రస్ట్ ఫౌండర్, 60వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు పీవీ సురేష్ నిర్వహించారు. జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తన ట్రస్టు ద్వారా నిరుపేదలకు, విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఆరేళ్ల నుంచి క్రమంతప్పకుండా గణతంత్ర వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా 960 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన యువకులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి భద్రినాథ్, పలు వార్డుల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



యువకులను అభినందిస్తున్న బెహరా రవితేజ, విజయ చైతన్య

గోపాలపట్నం: గోపాలపట్నం బెహరా ఆస్పత్రిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో అభిమానులు స్థానికులు హాజరయ్యారు. స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ ఏటా స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరానికి ఎస్ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ సంస్థ సహకారం అందించిందని తెలిపారు. తొలుత జీవీఎంసీ కోప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆస్పత్రి ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు వచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రంలో బెహరా విద్యాసంస్థల డైరెక్టర్ బెహరా విజయ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు



ప్రమాదానికి గురైన కారు

మల్కాపురం : 58వ వార్డు పిలకవానిపాలెం మలుపు వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం ఓ వైపునకు ఒరిగిపోయింది. ఘటనలో మరో రెండు ద్విచక్ర వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. పిలకవానిపాలెం సమీపాన గల నార్త్ ఇండియన్ ఒకరు గురువారం తెల్లవారుజామున తన స్నేహితుడి కారులో ఓ శుభకార్యానికి బయలుదేరారు. పిలకవానిపాలెం మలుపు వద్ద కారు అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. స్తంభం పక్కన పార్కు చేసిన రెండు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

స్వాతంత్ర్య సమరయోధులే స్ఫూర్తి

- వాడవాడలా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఐటీ శాఖ మంత్రి అమర్‌నాథ్



హెచ్‌పీసీఎల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఈడీ రతన్‌రాజ్



మల్కాపురం శాఖ గ్రంథాలయాధికారి అజయ్



గోపాలపట్నంలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ కొర్ర జయ



60వ వార్డులో జెండా ఎగురువేస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఆడారి ఆనంద్‌కుమార్



షిప్‌యార్డ్ చైర్మన్ హేమంత్ ఖత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న రఘు



మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



గుల్లలపాలెం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్, పీవీ సురేష్



సుసర్ల కాలనీలో సచివాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొమ్మిగి రమణ



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ లూథర్‌బాబు



కేంద్రీయ విద్యాలయం-2లో వివిధ వేషధారణలో విద్యార్థులు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమలలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆయా పరిశ్రమల అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. హెచ్‌పీసీఎల్ (విశాఖ రిఫైనరీ) వద్ద జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో అతిథిగా సంస్థ ఈడీ రతన్‌రాజ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. త్వరలో 185 టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సంస్థలో పని చేసిన సీనియర్ ఉద్యోగులకు, పలు రంగాల్లో రాణిస్తున్న వారికి ఈడీ ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే సంస్థ సీఎండీ హేమంత్ర ఖాత్రి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు విభాగాధికారులకు ప్రశంస పత్రాలను అందించారు. హల్‌షాప్ నుంచి సీనియర్ మేనేజర్ రఘుతో పాటు పలువురు అధికారులు ప్రశంస పత్రాలను అందుకున్నారు. అలాగే మల్కాపురం శాంతి భద్రతల విభాగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లూథర్ బాబు, మల్కాపురం శాఖ గ్రంథాలయాధికారి అజేయ్‌కుమార్ పోలీసుబ్యారెక్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ మల్లికార్జున్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

- 60వ వార్డు గుల్లలపాలెం వద్ద వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలలో రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి భద్రినాథ్, పలు వార్డుల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఇదే వార్డు పరిధిలో గుల్లలపాలెం వాకింగ్ పార్కులో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకలలో పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ పాల్గొన్నారు.
- 58వ వార్డు శ్రీహరిపురం,జీవీఎంసీ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- 61వ వార్డు మల్కాపురం నగరాలవీధి వద్ద జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 61,62వ వార్డుల కార్పొరేటర్లు కొణతాల సుధ,బల్లా లక్ష్మణరావులు జెండా ఆవిష్కరించారు.
- 59వ వార్డు నక్కవానిపాలెం వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకుడు దేవర అప్పలరాజుయాదవ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- మల్కాపురం శాఖ గ్రంథాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకలలో గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.
- మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల వద్ద , మల్కాపురం గాంధీజీ వీధి, మల్కాపురం పోలీస్ స్టేషన్ వద్ద గణతంత్ర వేడుకలు జరిగాయి.

గోపాలపట్నం పరిధిలో...

గోపాలపట్నం: గోపాలపట్నం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కొర్ర జయ జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేష్‌కుమార్, సర్వేయర్ జగదీశ్వరరావు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

- మర్రిపాలెం వుడాలే అవుట్ గ్రీన్ బెల్టు వాకింగ్ ట్రాక్ వద్ద హెల్దీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో డెప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- ఎన్ఎస్‌టీఎల్‌లో సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరావు జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమయయోధుల కలలు నెరవేర్చేందుకు ఎంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు పీవీఎస్ గణేష్ కుమార్, మను కోరుల్లా, శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొన్నారు.
- ఎయిర్ పోర్టులో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. అనంతరం సీఐఎస్ఎఫ్ జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, సీఐఎస్ఎఫ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.
- మాధవధార ఆర్‌టీఏ కార్యాలయంలో ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం జాతీయ జెండా ఎగురవేశారు.
- గోపాలపట్నం బాలుర బాలికల పాఠశాలలో స్కూల్ కమిటీ సభ్యులు, స్థానిక నేతలు ఆళ్ల పైడిరాజు, హెచ్ఎంలు రజని, ఎస్తేర్ హెప్సిబా, తదితరులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.
- యల్లపువాని పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపధ్యాయురాలు కవిత జెండాను ఆవిష్కరించారు. -సుసర్ల కాలనీ సచివాలయంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మడి రమణ జాతీయ జెండా ఎగురవేశారు. గ్రామ స్వరాజ్య సాధనకు సచివాలయాలే కీలకమన్నారు.

కేంద్రీయ విద్యాలయం

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు 104 ఏరియా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కేంద్రీయ విద్యాలయం-2 పాఠశాలలో గురువారం 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌టీఎల్‌లో జెండాకు వందనం చేస్తున్న డైరెక్టర్ శ్రీనివాసరావు



ఎయిర్‌పోర్టులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ శ్రీనివాసరావు



రవాణా శాఖ కార్యాలయంలో జెండా ఎగురువేస్తున్న ఉప రవాణా కమిషనర్ రాజారత్నం



గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం హెప్సిబా



యల్లపువాని పాలెం పాఠశాలలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ఘనంగా నర్సింగబిల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



ఆలయ ప్రాంగణంలో ఆడారి ఆనంద్ కుమార్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



అమ్మవారిని దర్శించుకుంటున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం, జనతా కాలనీ సమీప గొల్లపేటలో నూతనంగా నిర్మించిన నర్సింగబిల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో 9.45 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా వేద మంత్రాలతో నిర్వహించారు. అనంతరం చండీ హోమం, జయాధి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజల్లో ఆలయ నిర్మాణ దాత కేవీ బాలసుబ్రహ్మణ్యం దంపతులు పాల్గొన్నారు.

నర్సింగబిల్లి అమ్మవారిని పలువురు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే గణబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, వార్డు అధ్యక్షుడు గుణిశెట్టి శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

జీవో145 రద్దుపై హర్షం

అల్లిపురం (విశాఖ దక్షిణ): అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ద్వారా నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసిన డెవలపర్స్ విధిగా అదనంగా 5శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో 145ని, ప్రభుత్వం కొత్త జీవో.నం.13 ద్వారా రద్దు చేయడాన్ని నరెడ్కో ఏపీ చైర్మన్ జి.హరిబాబు, అధ్యక్షుడు ఎన్.శ్రీనగేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. వారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాఫిక్ ఎస్ఐకి ప్రతిభా పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఎస్ఐ లక్ష్మణరావు

గోపాలపట్నం: కంచరపాలెం ట్రాఫిక్ ఏఎస్ఐ లక్ష్మణరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఆయనను కంచరపాలెం స్టేషన్ సీఐ, ఎస్ఐలు సిబ్బంది అభినందించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



కేంద్రీయ విద్యాలయంలో జాతీయ గీతాలను ఆలపిస్తున్న విద్యార్థులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ నాయకులు

సింధియా : మల్కాపురం లోని నోసెనాబాగ్ కేంద్రీయ విద్యాలయ-1లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ ఇంచార్జ్ జి. ఉమాదేవి పాల్గొని పలు సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభించారు.

అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో....

పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం లోని 40వ వార్డు పరిధి సింధియాన్యూకాలనీలో(గాంధీగ్రామం) గల అగ్నికుల క్షత్రియ సంఘం పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వరంలో జాతీయ పతాకాన్ని ఆవష్కరించారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ..

జీవీఎంసీ 40వ వార్డు సింధియా న్యూ కాలనీలోనీ శ్రీ గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ, ఇందిరా ప్రియ దర్శిని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎన్‌టీయూసి సీనియర్ నాయకులు చల్లా సూర్య నారాయణ , స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీ.ఎస్.ఆర్.మూర్తి, అధ్యక్షులు పీ.కె.వీ.రమణ, ప్రధానకార్యదర్శి కె.జి.ఎం.గణేష్, అప్పలకొండ, ఎన్.వెంకటరావు పాల్గొన్నారు.

నావికుల సందడి



కేక్ కట్ చేస్తున్న నేవీ అధికారులు

సింధియా : 1973 నేవల్ బోయ్స్ ఎంట్రీ బ్యాచ్‌కు చెందిన 27 మంది గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ సర్కార్‌లో సమావేశమయ్యారు. ఈ కర్యాక్రమానికి వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా హాజరవ్వగా, మాజీ సైనికులు ఐఎన్ఎస్ సర్కార్ పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ పరేడ్‌ను నిర్వహించారు. అనంతరం వారు ఐఎన్ఎస్ సర్కార్ విండ్‌షీల్డ్ టూర్‌కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన నావికులు ట్రైనింగ్‌లో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

కమనీయం.. నిత్యకల్యాణం

సింహాచలం: స్వామికి నిత్యకల్యాణం మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఆలయ కల్యాణమండపంలో ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేదికపై వేంజేప చేసి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

బీచ్‌రోడ్డు: ప్లాస్టిక్ నిషేధిద్దాం-పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ యువతీ యువకులు నినదించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గో బడ్డీ యాప్ ఆధ్వర్యంలో గురువారం బీచ్ రోడ్డులోని ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం .. గుడ్డ సంచులను వినియోగిద్దామంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా 50 వేలు ప్లాస్టిక్ నిషేధిత పోస్టర్లను జీవీఎంసీ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్లు పలక శ్రీరామమూర్తి, అహ్మద్, రాజు, గో బడ్డీ యాప్ ప్రతినిధులు శివకుమార్, నర్సింగరావు, రాజుగౌడ్ పాల్గొన్నారు.

త్రివిధ దళాలకు ఏయూ సేవలు అమోఘం



గౌరవ వందనం స్వీకరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి, డీజీ శరద్‌కపూర్

ఏయూ క్యాంపస్: దేశ రక్షణ రంగాలలో పని చేస్తున్న ఉద్యోగుల ఉన్నత విద్య కలలు సాకారం చేసుకునే దిశగా ఆంధ్ర విశ్వవిద్యాలయ అందిస్తున్న సహకారం అమోఘమని భారత రక్షణ మంత్రిత్వ శాఖ డీజీఆర్ విభాగం డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ శరద్‌కపూర్ అన్నారు. గురువారం ఏయూలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శరద్‌కపూర్ మాట్లాడుతూ త్రివిధ దళాలలో పనిచేసి పదవీ విరమణ చేసే ఉద్యోగులకు నూతన భవిష్యత్తును అందించే దిశగా ఏయూ కృషి చేస్తుందన్నారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణ త్రికరణ శుద్ధిగా చేపడుతూ దేశభక్తితో ముందుకు సాగాలన్నారు. అందరికీ నాణ్యమైన ఉన్నత విద్యను అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ సహకారం, తోడ్పాటును అందిస్తున్నారన్నారు. వేడుకల్లో భాగంగా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, త్రివిధ దళాల ఉద్యోగుల గౌరవ వందనాన్ని వీసీ ప్రసాదరెడ్డి, అతిథి శరద్ కపూర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

- ముందుగా ఉదయం మేజర్ జనరల్ శరద్‌కపూర్ ఏయూ వీసీతో కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ రంగాల ఉద్యోగుల కోసం ఏయూ నిర్వహిస్తున్న కోర్సులు, అవగాహన ఒప్పందాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.